క్లుప్తంగా

పీవీసీ కంపెనీని సందర్శించిన ఒకేషనల్ విద్యార్థులు



పీవీసీ కంపెనీని సందర్శిస్తున్న విద్యార్థులు

నేరేడుచర్ల : సూర్యాపేటలోని సుధాకర్ పీవీసీ ఇండస్ట్రీస్‌ను నేరేడుచర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్యా కోర్స్ చదువుతున్న విద్యార్థులు శనివారం ఓజేటీలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమ నిర్వహణ, ఉత్పత్తి విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల అధ్యాపకులు కె.శ్రీనివాసులు, సీహెచ్.వెంకన్న తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి సహకరించాలి



పాఠశాలకు వస్తువులు అందజేస్తున్న దాత

చిలుకూరు : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి కోరారు. చిలుకూరుకు చెందిన మంత్రిప్రగడ లక్ష్మణ్‌రావు కుమార్తె అనూష ఇటీవల టీచర్ ఉద్యోగం సాధించిన సందర్భంగా ఆమె తాతయ్య జగన్‌మోహన్ రావు జ్ఞాపకార్థం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం ఇనుప ర్యాక్స్, విద్యుత్ బెల్‌ను బహూకరించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారుడికి అభినందన



వినయ్‌ను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ వీరబాబు, ఉపాధ్యాయులు

మఠంపల్లి : సీఎం కప్ రాష్ట్ర స్థాయి కబడ్డీ, తదితర క్రీడా పోటీలకు మఠంపల్లిలోని మోడల్ స్కూల్ విద్యార్థి వి.వినయ్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో ప్రిన్సిపాల్ వీరబాబు, పీఈటీ నాగరాజు, ఉపాధ్యాయులు వినయ్‌కు మెమొంటో అందజేసి అభినందించారు. ఖమ్మంలో ఈనెల 28, 29, 30 తేదీల్లో జరుగుతున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో వినయ్ పాల్గొంటున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

జామ్ తయారీపై మహిళలకు శిక్షణ



మహిళలకు శిక్షణ ఇస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు, విద్యార్థులు

గరిడేపల్లి : గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని మల్లారెడ్డి విశ్వ విద్యాలయంనకు చెందిన విద్యార్థినులు గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జామ్, లెమనైడ్ తయారీ విధానంపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. మహిళలు ఇంట్లో ఉండే జామ్, లెమనైడ్ తయారీ చేసి ఉపాధి పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త సుగంధి, టి.మాధురి, మహిళలు చంద్రకళ, మాలతి, కళ్యాణి, రమాదేవి, జయమ్మ, రజిత తదితరులు పాల్గొన్నారు.

‘మిట్స్’లో విద్యార్థులకు సీఏడీడీపై వర్క్‌షాప్



మిట్స్ కళాశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న రవికుమార్

చిలుకూరు : మండలంలోని మిట్స్ కళాలలలో బీ ఫార్మసీ విద్యార్థులకు మిట్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఫర్ ఉమెన్ ఆధ్వర్యంలో శనివారం కంప్యూటర్ ఎయిడెడ్ డ్రగ్ డిజైన్ (సీఏడీడీ) పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాపును విజయవాడలోని ఫార్మా స్యూటికల్స్‌కు చెందిన కనవరపు రవికుమార్ ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు కంప్యూటర్ ఎయిటెడ్ డ్రగ్ డిజైన్‌పై అవగాహన పెంచుకోవాలని, రానున్న రోజుల్లో ఈ డిజైన్‌కు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. అనంతరం కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ మధిర ప్రీతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ మధిర గౌతమ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సీహెచ్.కేశవరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ నర్సిరెడ్డి, ఫార్మసీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ రాము, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

అధ్యక్ష పదవిపై నేతల నజర్

- కాంగ్రెస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్ష పదవి కోసం ఆశావహుల ప్రయత్నాలు
- ఇటు నామినేటెడ్ పదవులపై పలువురి నాయకుల ఆశలు

కోదాడ : కాంగ్రెస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్ష పదవి కోసం పార్టీలో పలువురు నేతలు పోటీ పడుతున్నారు. ప్రస్తుత పట్టణ అధ్యక్షుడిగా ఉన్న వంగవేటి రామారావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులు కావడంతో అధ్యక్షుడి పదవి ఖాళీగా ఉంది. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నందున పట్టణ అధ్యక్షుడిని నియమించాలని పలువురు నేతలు మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతికి సూచించినట్లు తెలిసింది. సామాజిక వర్గాల సమతుల్యం కోసం ఈ పదవిని బీసీ లేదా మైనార్టీ వర్గాలకు ఇచ్చే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. కోదాడ మున్సిపాలిటీ చైర్మన్ పదవి ఓసీ మహిళకు రిజర్వు కావడంతో పార్టీ పట్టణ అధ్యక్ష పదవి ఇతర సామాజిక వర్గాలకు ఇవ్వడమే సబబనే వాదనను పలువురు ముందుకు తెస్తున్నారు.



ఎమ్మెల్యే ఆశీస్సులు ఆయనకే !

కోదాడ పట్టణానికి చెందిన పలువురు ద్వితీయ శ్రేణి నేతలు పార్టీ పట్టణ అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్నారు. కాంగ్రెస్ నాయకుడు బాల్‌రెడ్డి కొంతకాలంగా ఈ పదవి కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎమ్మెల్యే ఆశీస్సులు కూడా ఈయనకు ఉన్నట్లు ప్రచారం. ఇద్దరు మాజీ సర్పంచ్‌లు కూడా ఇతనికి మద్దతు నిలుస్తున్నట్లు తెలుస్తోంది. ఇక మున్సిపాలిటీ ప్రస్తుత వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు కూడా ఈ పదవిని ఆశిస్తున్నారు. ఆయనతో పాటు కోల్ల కోటిరెడ్డి, వంటిపులి వెంకటేష్‌తో పాటు మరో ఇద్దరు మైనార్టీ నాయకులు, ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ఒకరు పోటీ పడుతున్నారు. మంత్రి, ఎమ్మెల్యే ఎవరి వైపు మొగ్గు చూపుతారో వారికి పదవి దక్కే అవకాశం ఉంది.

నామినేటెడ్ పదవులపై ఆశలు..

కోదాడ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు నామినేటెడ్ పదవులపై గంపెడు ఆశలు పెట్టుకున్నారు. గడిచిన సంవత్సర కాలంగా మంత్రికి, ఎమ్మెల్యేను కలిసి తమను పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నారు. గత నెలలో కోదాడకు చెందిన వంగవేటి రామారావుకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిచ్చారు. ఇక ఎడమ కాలువ మాజీ చైర్మన్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డికి రేపో, మాపో రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి వస్తుందని ప్రచారం సాగుతున్నా అది కార్యరూపం దాల్చడం లేదు. ఇక మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, చింతలపాటి శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, కేఎల్ఎన్ ప్రసాద్ నామినేటెడ్ పదవులను ఆశిస్తున్న వారి జాబితాలో ముందున్నారు. కొత్త సంవత్సరంలోనైనా తమకు పదవులు ఇప్పించాలని వీరు మంత్రిని, ఎమ్మెల్యేను గట్టిగానే కోరుతున్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేత

మునగాల : మండల కేంద్రం శివారులోని చెరువుకట్ట శివాలయం ప్రాంగణంలో శనివారం మండల కేంద్రానికి చెందిన ఎన్ఆర్ఐ వాసా దిలీప్‌కుమార్ తెలంగాణ అమెరికా తెలుగు అసోసియేషన్ సహకారంతో 12 మంది దివ్యాంగులకు ట్రైసైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్‌కుమార్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా ఉద్యోగరిత్యా అమెరికాలో నివసిస్తూ తమ అసోసియేషన్ ద్వారా సామాజిక సేవ చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, వాసా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేస్తున్న ఎన్ఆర్ఐ వాసా దిలీప్

దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయింది



నడిగూడెం : మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు



హుజూర్‌నగర్ : మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

హుజూర్‌నగర్ : దేశం ఒక గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. శనివారం చింతలపాలెంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కొండారెడ్డి, అరుణ్ కుమార్, ఇంద్రారెడ్డి, రంగాచారి, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్‌కు నివాళి

నడిగూడెం : దివంతగ భారత ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల శనివారం నడిగూడెం మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి మల్లెల వెంకన్న, స్థానిక గ్రామ పంచాయతీ సిబ్బంది చిమట నాగరాజు, గంటెపంగు వెంకన్న, దున్నా వెంకటమ్మ, అనిల్, సురేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నేరేడుచర్ల : మండలంలోని ముకుందాపురంలో గల 33/11కేవీ సబ్ స్టేషన్‌లో 33 కేవీ లైన్ పనులు జరుగుతున్నందున ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో నేరేడుచర్ల ఇన్‌చార్జ్ ఏఈ పందిరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ముకుందాపురం సబ్ స్టేషన్ పరిధిలోని ఫీడర్లన్నిటికీ విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించాలని కోరారు.

నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి



సమావేశంలో వాస పల్లయ్య, తదితరులు

నేరేడుచర్ల : అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండిస్తూ వామ పక్షాల పార్టీల పిలుపు మేరకు ఈనెల 30వ తేదీన పట్టణ, మండల, గ్రామ, జిల్లా కేంద్రాల్లో చేపట్టబోయే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల కార్యదర్శి వాస పల్లయ్య పిలుపునిచ్చారు. శనివారం నేరేడుచర్లలో జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో పీవైఎల్ జిల్లా నాయకులు వాస కరుణాకర్, రైతు సంఘాల నాయకులు అంబటి భిక్షం, సైదులు, రజాక్, విజయ్, సీహెచ్.లక్ష్మి, పావని, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నాయకుల పరామర్శ



రామకృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గరిడేపల్లి : మండలంలోని పాత అప్పన్నపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ సర్పంచ్ లింగనబోయిన రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. శనివారం ఆయన దశదిన కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్‌కుమార్, రాం సైదులు, మాజీ ఎంపీటీసీ కడప ఇస్సాక్, జీలకర్ర రామస్వామి, విశ్వనాథం, అమరవరపు సతీష్‌కుమార్, దూళిపాళ ధనుంజయనాయుడు, వీరయ్య, చిలకరాజు శ్రీను, రామనర్సు, కీసర నాగయ్య, గోపి తదితరులు పాల్గొన్నారు.

యువత కోసం క్రీడా ప్రాంగణం



మంచ్యాతండాలో ప్రభుత్వ భూమిని జేసీబీతో చదును చేయిస్తున్న గ్రామస్తులు

మఠంపల్లి : మండలంలోని మంచ్యాతండాలో యువత కోసం శనివారం గ్రామ పెద్దలు, యువకులు క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేసేందుకు జేసీబీతో ప్రభుత్వ భూమిని చదును చేయించారు. గ్రామానికి చెందిన మాళోతు బాబునాయక్ ఆర్థిక సహకారం అందించడంతో స్థలం బాగు చేయించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు కోట్యానాయక్, రాయసెల్, కిషన్‌నాయక్, మీనా సక్రియా, చంద్రు, నాయకులు బాబు, రవి, శంకర్, నాగేశ్వరరావు, శ్రీను, హుస్సేన్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతి

మేళ్లచెరువు : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం మేళ్లచెరువు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ అస్గర్‌అలీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్‌లు నెరవేర్చాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు వెంకన్న, వెంకటేశ్వర్లు, ఉప్పలమ్మ, సైదులు, కిరణ్, మోష, నాగరాజు, సైదా, కుమారి, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



బియ్యం, ఆర్థికసాయం అందజేస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

హుజూర్‌నగర్ : పట్టణ పరిధిలోని రామస్వామి గట్టు వద్ద పెయింటర్‌గా జీవనం సాగిస్తున్న హరిబాబు ఇటీవల చనిపోయాడు. దీంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న హరిబాబు భార్య మాధవి, కుమారునికి శనివారం మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్‌రెడ్డి 50 కేజీల బియ్యం, రూ.2 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో నాయకులు సులువ చంద్రశేఖర్, రెడపంగు రాము, నాయకులు కస్తాల రవీందర్, దగ్గుబాటి బాబురావు, కస్తాల సైదులు, పారసాయి, పిల్లి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కోదండ రామాలయంలో సుదర్శన యాగం

నేరేడుచర్ల : ధనుర్మాసం, మాస శివరాత్రిని పురస్కరించుకొని నేరేడుచర్ల మున్సిపాలిటీలోని శ్రీకోదండ రామాలయంలో ఆదివారం వేదపండితులు ములుగు శ్రీనివాసచార్యుల బృందంతో సుదర్శన యాగం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శనివారం తెలిపారు. ఉదయం 6 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, 9 గంటలకు లక్ష్మీ సుదర్శన యాగం ఉంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ, ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలి

హుజూర్‌నగర్ : రైస్ మిల్లుల్లో పనిచేసే దిన సరి కూలీలకు ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని టీఎస్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు. శనివారం రైస్ మిల్లు అసోసియేషన్ నాయకులకు దిన కూలీల డిమాండ్ నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికులకు రోజుకూలితో పాటు అలవెన్స్ పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కోటమ్మ, స్వరూప, మున్నీ, సుజాత, ఫాతిమా, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లకు ఇన్సూరెన్స్ తప్పనిసరి



స్టిక్కర్లు చూపుతున్న నాయకులు, డ్రైవర్లు

హుజూర్‌నగర్ : డ్రైవర్లు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని టీఆర్ఎస్‌కేవీ నాయకుడు పి.ఉపేందర్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌పట్టణంలో నిర్వహించిన మినీ ట్రాన్స్‌పోర్ట్, ట్రాలీ ఆటో యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసులు సూచించిన విధంగా తమ వాహనాలకు పీసీ నంబర్లు వేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు నాగేంద్రబాబు, శ్రీనివాస్, వీరమల్లు, గౌస్, మంగయ్య, నరేష్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న గుడిపూడి వెంకటేశ్వరరావు

గరిడేపల్లి : వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గుడిపూడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం గరిడేపల్లి మండల కేంద్రంలో సూర్యాపేట లయన్స్ కంటి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 35 మందిని ఆపరేషన్లకు రెఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ కంటి ఆస్పత్రి రీజినల్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్, పవన్, వీరాచారి తదితరులు పాల్గొన్నారు.

రేపు నల్లగొండలో సీపీఐ బహిరంగ సభ



సీపీఐ జెండా ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

గరిడేపల్లి : సీపీఐ శత వార్షికోత్సవాల సందర్భంగా నల్లగొండలోని ఎన్‌జీ కాలేజీ మైదానంలో ఈ నెల 30న నిర్వహించబోయే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. శనివారం గరిడేపల్లి మండలంలోని కొండాయిగూడెం గ్రామంలో సీపీఐ వంద వసంతాల వేడుకల్లో భాగంగా పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకటరెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు అంబటి వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, కేతిరెడ్డి సంజీవరెడ్డి, సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఏసుపాదం, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



మండల స్థాయి అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్‌నంద్‌లాల్ పవార్

మేళ్లచెరువు: మండలంలోని పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తిచేయాలని మండల అధికారులను కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్ ఆదేశించారు. శనివారం మేళ్లచెరువులోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, స్త్రీ, శిశు సంక్షేమం, పంచాయతీరాజ్, జాతీయ ఉపాధి హామీ పనులు, మహిళాశక్తి పథకం, ఆరోగ్యశాఖ, వ్యవసాయం, రెవెన్యూ, తాగునీరు, విద్యాశాఖ శాఖల పనితీరుపై రివ్యూ నిర్విహించారు. వచ్చే వేసవి నాటికి పెండింగ్‌లో ఉన్నటువంటి మిషన్ భగీరథ పనులు పూర్తిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటికి సత్వర పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. సమావేశం అనంతరం గ్రామంలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న సెల్ టవర్ పనులు నిలిపి వేయాలని గ్రామస్తులు వినతిపత్రం అందించారు. విషయాన్ని పరిశీలించాలని స్థానిక ఈఓను ఆదేశించారు. సమావేశంలో డీపీఓ నారాయణరెడ్డి, డీఎంహెచ్ఓ కోటాచలం, డీఈఓ అశోక్, సీఈఓ అప్పారావు, ఆర్డీఓ శ్రీనివాసులు, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, డీఎల్‌పీఓ యాదగిరి, తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ అస్గర్ అలీ, ఎంపీఓ ఫరీద్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ పనులపై సామాజిక తనిఖీ ప్రజా వేదిక



ఓపెన్ ఫోరంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది

మునగాల : మండల వ్యాప్తంగా 2023– 24 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన ఉపాధి హామీ పనులపై మునగాల మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన 15వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక సాదాసీదాగా జరిగింది. ఉపాధి హామీ పథకంలో పనులు, పనిముట్ల ఖర్చు రూ.6.17 కోట్లకు సంబంధించిన ఆడిట్ నిర్వహించారు. ఓపెన్ ఫోరంలో ఉపాధి కూలీలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు లేకుండా, కేవలం 22 గ్రామ పంచాయతీలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో రూ.52వేల జరిమానాలతో పాటు రూ.1,97,131ల రికవరీకి అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీఓ బి.శిరీష, అంబుడ్స్‌మెన్ లచ్చిరామ్‌నాయిక్, విజిలెన్స్ విభాగం సిబ్బంది లింగారెడ్డి, ఆషారాణి, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, మండల పంచాయతీ అధికారి దార శ్రీనివాస్, ఏపీఓ శైలజ, ఉపాధి హామీ పథకం ఈసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డీఎస్ నకారా సేవలు మరువలేనివి



రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు

కోదాడరూరల్ : రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ కోసం డీఎస్ నకారా చేసిన సేవలు మరువలేనివని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో నిర్వహించిన జాతీయ పెన్షనర్ల దినోత్సవంలో ఆయన మాట్లాడారు. సుదీర్ఘకాలంగా ప్రభుత్వానికి సేవలందించిన ఉద్యోగులకు పెన్షన్ లేకపోవడం సరికాదని భావించి నకారా న్యాయస్థానానికి వెళ్లి పెన్షన్ తీసుకొచ్చారని తెలిపారు. పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా 70 సంవత్సరాలు నిండిన వారితో పాటు డిసెంబర్‌లో పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సంఘం కోదాడ యూనిట్ అధ్యక్షుడు వేనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, సెక్రటరీ బొల్లు రాంబాబు, వెంకటేశ్వరరావు, రఘువరప్రసాద్, విద్యాసాగర్, అమృతారెడ్డి, పొట్టా జగన్మోహన్‌రావు, ఖలీల్‌అహ్మద్ తదితరులు ఉన్నారు.

ఆలయాల్లో వైభవంగా ధనుర్మాస పూజలు



హుజూర్‌నగర్ : శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో స్వామివారి పల్లకి మోస్తున్న మహిళలు



హుజూర్‌నగర్ : అభయాంజనేయస్వామి ఆలయంలో గోదాదేవికి పూజలు చేస్తున్న భక్తులు

హుజూర్‌నగర్ : పట్టణంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం టీచర్స్ కాలనీలోని శ్రీజ్ఞాన సరస్వతి ఆలయంలో శ్రీకృష్ణ, గోదా, రామానుజులకు అష్టోత్తరాలతో పూజ చేశారు. తిరుప్పావై సేవాకాలాన్ని శ్రద్ధగా గానం చేశారు. అర్చకులు శ్రీకృష్ణ, గోదా దేవి ఉత్సవ మూర్తులను పూలు, తులసిమాలలతో అలంకరించి పల్లకీ సేవ నిర్వహించారు. పూజారులు, పాలకవర్గం, భక్తులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో..

పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో గోదాదేవి అమ్మవారికి చామంతి, గులాబి పూలు, అరటిపండ్లతో విశేష పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, ఆలయ పాలకవర్గం, గోదా సేవా తరంగణి సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 3న ‘లక్ష డప్పులు.. వెయ్యి గొంతుకలు’



సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

నడిగూడెం : హైదరాబాద్‌లో ఫిబ్రవరి 3వ తేదీన ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే లక్ష డప్పులు, వెయ్యి గొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కళాకారుల కవాతు కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఉప్పల నాగార్జున, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాల్ వద్ద నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. సమావేశంలో ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు మిట్టగణుపుల మోష, రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్, నాయకులు దున్నా అభిమన్యు, యాతాకుల రాజేష్, దున్నా ప్రవీణ్, వంశీ, శ్రీకాంత్, రవి, రాజు, వెంకన్న, శ్రీను పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

మఠంపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం పెట్టాలని, నాణ్యమైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకుడు ఎం.రాజు కోరారు. శనివారం మఠంపల్లిలోని జడ్పీహెచ్ఎస్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాగునీరు లేక వంటకు వాడే నీటిని తాగుతున్నారని, దీంతో వారు రోగాల బారిన పడే ప్రమాదం ఉందన్నారు. ఆయన వెంట ఆ సంఘం నాయకులు రమేష్, అఖిల్, సురేందర్ తదితరులు ఉన్నారు.

సొంత ఖర్చుతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు



రఘునాథపాలెంలో జేసీబీతో గుంతలు తవ్విస్తున్న నాయకులు

మఠంపల్లి : మండలంలోని రఘునాథపాలెం గ్రామానికి చెందిన యువకుడు మాఖం నరసింహారావు సొంత ఖర్చుతో 12వ వార్డులో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయిస్తున్నాడు. శనివారం స్తంభాల ఏర్పాటుకు జేసీబీతో గుంతలు తీయు పనులను స్థానిక నాయకులతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు పి.దస్తగిరి, వెన్నా చినభద్రారెడ్డి, గాలీబ్, మస్తాన్, పెద్దహసన్‌సా, మన్సూర్, హాసన్, మహమ్మద్, గన్నేసాబ్, బుజ్జా, పెద్దదస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని సీపీఎం మండల కార్యదర్శి పోషణబోయిన హుస్సేన్ కోరారు. శనివారం మండలంలోని కరక్కాయల గూడెంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి మొబైల్ యాప్ ద్వారా సర్వే చేయించి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చూడాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యుడు చింతకుంట్ల సైదయ్య, వీరయ్య, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.